వున్నాడు. ఇంత రచ్చ జరిగినా ఈ కుర్రాడిని పల్లెత్తు మాట అనలేదు. కన్నెత్తి అతని వైపు కూడా చూడలేదు. వాళ్ళు పోగానే శ్రీబాబుగారు ఈ కుర్రాడి వైపు తిరిగి "ఏం బాబు ఎక్కడి కొచ్చావ్?" అని ఎంతో మధురంగా పలకరించారు. "తమ దర్శనానికి వచ్చాను. స్వామి" అని అనగానే "అయిపోయిందిగా ఇక వెళ్ళిరా" అని ప్రేమగా అన్నారు. రవి తిరిగి వచ్చేశాడు. రవిని అంత ప్రేమగా పలకరించేందుకు అతని పారాయణే కారణము. అతని పారాయణే చివటంలోని టీ కొట్టు అతను తనకై తానే శ్రీబాబుగారి అడ్రసు చెప్పేటట్లు చేసింది. గనుక శ్రీబాబుగారి కృప పొందాలంటే జీవితంలో మన నడవడిలో సత్యం, ధర్మం తప్పకుండా ఉండడం, మన పారాయణే కారణాలని మనం బాగా గుర్తించాలి.



# శ్రీ శ్రీ శ్రీ సుధీంద్ర బాబు గారు



రచన: పెసల సుబ్బరామయ్య

## సర్వసమర్ధ సద్గురు శ్రీ శ్రీ శ్రీ సుధీంద్రబాబుమహరాజ్‌గారు

మహనీయుల దర్శనం పుణ్యం స్పర్శనం పాపనాశనం- అన్నారుపెద్దలు. ఈ మహనీయుని దర్శించి వారి ఆశీస్సులు తోటిభక్తులందరూ పొందాలనే ఆకాంక్షతో ఈ అనుభవాలు మీకు తెలుపుచున్నాను. వీరి దర్శనానికి వేళ్ళేవారు గుంపుగా వెళ్ళరాదు. బాగా పారాయణచేసి శ్రీబాబుగారి రూపంలో మిమ్ములను దర్శించ వెళ్ళుచున్నాను. వారి రూపంలో మీ ఆశీస్సులు నాకు అనుగ్రహించ వేడుకొనుచున్నాను అని బాబాకు విన్నవించుకొని వెళ్ళండి. ఆ గ్రామానికి ఒక్కొక్కరే పోతే శ్రేష్టము. ఇద్దరు వెళ్ళినాగాని ప్రక్కవారి సంస్కారాల ప్రభావము మన మీద ఉండి వారి దర్శనమే కాదు. వారిదగ్గర అబద్దంచెప్పడం ఎంతో ప్రమాదము. దేవునితో అబద్దంచెప్పడమే అవుతుంది.

వీరు తణుకు రైల్వేస్టేషన్ ప్రక్కన గల చివటం గ్రామ సమీపాన గల ఉండ్రాజ వరంలో ఉన్నారు. ప్రక్క గ్రామమైన కాకర పర్రులో గృహము నిర్మించుకొని అందులోకి గృహప్రవేశమైనది లేనిది తెలియదు. శ్రీ భరద్వాజ మాష్టారు గారికి వీరంటే ఎనలేని ప్రీతి. తన దగ్గర కొచ్చిన వారందరికీ వారి దర్శనం వెంటనే తప్పక చేసుకోమని చెప్పేవారు నన్ను గూడా అలానే వారి దర్శనార్దం పంపారు.

శ్రీ చివటం అమ్మగారు సమాదిచెందాక వెంకటగిరి వాస్తవ్యుడైన శ్రీ గోపాల్‌నేను చెప్పినందున శ్రీ బాబు గారి దర్శనానికి వెళ్ళాడు. ఎవరు చెపితే వచ్చాడో కనుక్కోమని తన దగ్గరున్న పది సంవత్సరాల పిల్లవాణ్ణి



పంపారు. అందుకు సమాధానంగా "నాకై నేనే వచ్చాను" అని చెప్పిపంపాడు. అది వినగానే శ్రీ బాబుగారు ఉగ్రులై వాణ్ణి చంపి కాలవలో పారెయ్‌మని కేకలేశారు. వాళ్ళెంత చెప్పినా గోపాల్ కదలలేదు. వాణ్ణి చంపకుంటే నిన్ను చంపుతాను అని తన పాలేరుపై విరుచుకు పడ్డారు. గోపాల్ కదలలేదు. ఇట్లాకాదని శ్రీ బాబుగారు చలితో కూడిన పెద్దవాన కురిపించారు. అయినా ఇతడు మొండి కేసి కదలలేదు. వాన వెలిసింది దోవన వెళ్ళే రైతు వచ్చి తన పంగాలు కర్రను గోపాల్ మెడకు పెట్టి "ఆయనేమైనా మీ జవానా? ఇప్పుడు దర్శనం కాదంటే ఎన్నాళ్ళయినా తిరగవలసిందే. పోతావా దేహ శుద్ధి జరగాలా" అని ఖరువుగా బెదిరిస్తే వచ్చేశాడు. బాబుగారు రైతుకేమీ చెప్పకుండాకే ఇతనిని తరుముతున్నాడు గనుక శ్రీ బాబుగారే ఆ రైతు రూపంలో వచ్చారని నాభావన.

ఈ గోపాల్ నా దగ్గర కొచ్చి పై వృత్తాంతమంతా చెప్పాడు "దేవుని దగ్గర అబద్దం చెప్పవచ్చునా? నేను చెపిత గదా నీవు వెళ్ళింది. ఆ మాటే అక్కడ చెప్పవచ్చు గదా, నాకై నేనే వచ్చానని చెప్పడం అబద్దం కదా? ఇప్పుడైన నిజమైన పశ్చాత్తాపంతో చెంపలేసుకో వారు క్షమిస్తారు" అన్నాను. ఆపిల్లవాడు కన్నిటితో క్షమాపణ చెప్పగానే నాటి రాత్రి శ్రీ బాబు గారు ఇతనికి స్వప్న దర్శన మనుగ్రహించారు శ్రీ బాబు గారు సర్వ వ్యాపి, సర్వజ్ఞులు కానిదే అతడు క్షమాపణ చెప్పగానే దర్శనమీయరు. గనుక వారు దైవస్వరూపులని మనం గుర్తించాలి.

సూళ్ళూరు పేట - శ్రీ రవి చంద్రగారు ఇలా వ్రాస్తున్నారు.

మే 2000 లో నేను చివటం అమ్మదర్శనానికి వెళ్ళాను. శ్రీ సుధీంద్ర

బాబుగారిని దర్శనము చేసుకొనవలెనని మనస్సులో వుంది. ఆయన అడ్రస్సు ఒక భక్తుని ద్వారా తెలుసుకొన్నాను.అమ్మ దర్శనం చేసుకొని ఉదయం 9 గంటలకు ఉంద్రాజవరం లో బాబు గారింటి దగ్గరకు చేరాను. ఆయిల్లు తలుపు తట్టి బాగున్నారా అని అడిగాను. ఆ ఇంటిలో పర్మినెంట్ గా వున్న వ్యక్తి తలుపు తెరచి ఎవరు మీరు అని అడిగారు. బాబు గారున్నారా అని అడగడం, తలుపు మూసుకొని లోపలకి వెళ్ళడం ఒకేసారి జరిగినది. వారి యింటి ఎదురుగా వున్న అరుగు మీద కూర్చున్నాను. అరగంట తరువాత మరలా వచ్చారు. ఎవరు మీరు, ఎలా బాబుగారి గురించి తెలుసు అని అడిగారు.బాబా చరిత్రలో చదివాను. నెల్లూరు లో కొంతమంది భక్తులు స్వామివారి గురించి మాట్లాడు కొంటుంటే విన్నాను. అందుకే రాత్రి చివటంలో వుండి ఉదయాన్నే ఇక్కడకు వచ్చాను అని అన్నాను స్వామి దర్శనము కొరకు వచ్చాను అని అనగానే మీరు వెళ్ళండి వెళ్ళండి అని చెప్పి లోపలికి వెళ్ళారు. మరల కొంతసేపటికి బయటకు వచ్చి బాబుగారు తణుకు వెళ్ళారు. ఇక్కడ ఎవరు ఉండకూడదు వెళ్ళండి అన్నారు. ఆయన ఎంత చెప్పినా నా మనస్సు లో స్వామి దర్శనము కానిదే వెళ్ళకూడదని నిర్ణయించుకొని బయట కూర్చుని వున్నాను. ఇంతలో లోపలి నుండి ఒక భారీ విగ్రహం వచ్చి అక్కడే వున్న కారుదగ్గర నిలబడి నన్ను అలా అలా చూస్తూ వున్నాడు. అయిదు నిమషాల తరువాత తలుపు తెరుచు కొనటము జరిగినది. పూజ్య శ్రీ సుధీంద్రబాబు గారు అనే మహనీయులు రావటం, ఆయనను అలాగే చూస్తూ నమస్కారం అని మనస్సులో అనుకొని చేతులు జోడిస్తే ఏమంటారో అని భయపడుతూ



దర్శనం అయిపోయింది. ఆయన కారులో ఎక్కి కూర్చుని తణుకు వెళ్ళేందుకు వచ్చారు చాలు అని అనుకొంటూ శ్రీ స్వామి వారిని చూస్తున్నాను.

స్వామి :- ఎవరు నువ్వు? ఎక్కడి నుండి వచ్చావు? ఎందుకొచ్చావు అనే మాటలు బాణాలులా వచ్చాయి.

నేను :- సూళ్ళూరు పేట నుండి వచ్చాను శ్రీ హరికోట లో పనిచేస్తున్నాను. మీ దర్శనం కోసం వచ్చాను స్వామి అన్నాను.

స్వామి :- ఏమిటి? చివరిలో ఎదో తగిలిచ్చావు, అదేమిటి అన్నారు.

నేను :- తదేకముగా స్వామిని చూస్తూ నిలబడి యున్నాను.

స్వామి:- నేను స్వామిని అని తెలుసుకొని వచ్చావా? నేను నిన్ను రమ్మన్నానా? ఇక్కడ నీ ఆస్తి ఏమయినా వున్నదా? చెప్పరా చెప్పు. నీకోసం నేను ఎక్కడకు వెళ్ళకుండా ఇంటిదగ్గరేవుండాలా చెప్పు అని గదమాయించారు. ఆస్వామి వారి అరుపులకు ఇరుగుపొరుగు వారు గోడల మీద నుండి యిళ్ళ ముందుకు వచ్చి నిలబడి చూస్తున్నారు. శ్రీ స్వామివారు నృసింహ స్వామి అవతారంలా నాముందు వచ్చి నిలబడ్డారు. నా జన్మ ధన్యమైనది. బంగారు రంగు గల శ్రీ స్వామి పాదాలు దర్శనమైనవి. పాదాల వైపు చూస్తూ అలానిలబడి నా నుండి కొంచెము దూరము జరిగిన స్వామి, చేతికి గడియారం, మెడలో మాల ఆహా వెళ్ళవోయ్, వెళ్ళురా, మరలా కేకలు పెడ్తూ నా పైకి వచ్చారు. కాని నా మనస్సులో ఎంతో ఆనందము స్వామి వారు ఎమన్నా ఏమి చేసినా ఆనందముతో అక్కడనుండి అటుయిటు జరుగక నిలబడి యున్నాను.

ఎవరు చెప్పారు నా గురించి అని అన్నారు.

నేను:- బాబా చరిత్రల్లో ఇంకా కొన్ని పుస్తకములలో చదివి తెలుసు కొని వచ్చా!

స్వామి:-ఎక్కడ ఆ పుస్తకములు, చూపు చూపవోయ్ మరల ముందు కొచ్చారు. జనం చుట్టూ మూగుతున్నారు. ఇంతలో కారు దగ్గర నిలబడి వున్న పెద్ద మనిషి ఏ బుక్ లో వుందో చెప్పు. ఎవరు చెప్పారు చెప్పు. ఎవరు నువ్వు? ఏం మాట్లాడవు అంటూ స్వామికంటె ఎక్కువగా దబాయించారు. నేను వెంటనే ఆ పెద్ద మనిషి తో మీ విషయం కాదు. మీరు మధ్యలో దూరడం ఎందుకు? తప్పుకో అని అన్నాను.

వెంటనే స్వామి:- ఆ పెద్దమనిషిని మీరు ప్రక్కకు వచ్చెయండి. వాడు అసాధ్యుడు సామాన్యుడు కాడు, నక్సలైట్‌లా వున్నాడు. వాడు నక్సలైటు అని గట్టిగా కేకలు వేశారు. జనం నా వైపు మూగుచున్నారు. వెంటనే స్వామి నిలబడిన స్థలములో ఆ పాదముద్రలకు నమస్కరించి స్వామి వైపు ఒకసారి చూశాను.

స్వామి:- నేను వెళ్ళాలి నీవు వెళ్ళు అని అనటం వినబడింది. ప్రశాంతముగా తిరిగి చివటం చేరాను. చివటం అమ్మకు నమస్కరించుకొని తిరిగి సూళ్ళూరు పేట వచ్చాను.

జై జై జై శ్రీ సుధీంద్రబాబు మహరాజుకి జై

దమ్మపేట ఇ.సాయిసుబ్రమణ్యం ఇలా వ్రాస్తున్నాడు

శ్రీ సుధీంద్ర బాబుగారి దర్శనం కోసం చివటం నుండి ఉండ్రాజ వరం



వెళుతూ బాబాను మాత్రం తండ్రీ నాకేది అవసరమనుకొంటావో అది ప్రసాదించు అని ప్రార్థించుకుంటూ సాయి నామస్మరణతో వెళ్ళి బాబు గారి యింటి ముందు నుంచొని సాయి నామ స్మరణ చేసుకొంటున్నాను. అంతలో బాబు గారి పాలేరు బయటకు వచ్చి ఎవరు కావాలని అడిగి నీకేమైనా బాకీ ఉన్నామా లే వెళ్ళు ఇచ్చట నుండి అట్లాచెబుతూ, తిడుతూ నేనుకొంత జరిగినా అచ్చటనే మారు మాటలు ఎక్కువ చెప్పక సాయి నామ స్మరణ చేసుకుంటుండటంతో లోపలికి వెళ్ళిపోయారు. తరువాత కొంత సేపటికి వర్షం కూడ కురిపించారు. పాలేరు ఎందుకు బాబుగారి దర్శనం అంటే, సినిమాలపై వ్యామోహం పోగట్టటానికి అని చెప్పాను. అప్పుడు ముఖ్యంగా సినిమా మొదలగు వాటిపై వ్యామోహం బాగా పీడిస్తుండటంతో అలా చెప్పాను. కొన్ని గంటలు అయి మధ్యాహ్నం వర్షం కొంత తగ్గి పురుగులు, ఈగలు కండ్ల వద్ద ముఖంపై వ్రాలుతున్నా సాధ్య మైనంత వరకు వాటిని పట్టించుకోకుండా సాయి, సాయి అని నామం చెప్పుకుంటూ ఉన్నాను. ఇరుగు పొరుగువారు కొందరు వచ్చి అన్నం తింటావా అని, ఎక్కడ నుండి వచ్చావు మొదలగు ప్రశ్నలు అడుగుతుంటే నామం ఆపక వారికి దండం పెట్టి నా గొడవ పట్టించు కోవద్దని మీరు దయచేసి వెళ్ళిపొమ్మని సైగలతోనే దండంపెడుతూ వెళ్ళి పొమ్మని చెబుతున్నాను. ఆ వ్యామోహం పీడిస్తున్నప్పుడు వీళ్ళెవ్వరూ నన్ను బయట పడవేయలేరు కదా! రక్షించలేరు కదా! సుధీంద్ర బాబు గారు (బాబా) చూడటానికి నాకూ వీరికి ఏంతో ఖఠినాత్ములుగా కనిపిస్తున్నా, వీళ్ళందరూ కరుణా మయులుగా కనిపిస్తున్నా కేవలం ఆ సమయంలో

నన్ను రక్షించ గలిగింది వారు ఒక్కరే కదా! వారు చూడటానికి ఖఠినాత్ములుగా కన్పించినా ఈ శిక్షణతో నన్ను ఆ వ్యామోహం నుండి బయట పడవేయగల కరుణామయులు గదా! ఎన్నో రోజులు ఆ వ్యామోహంతో బాధపడి సాధ్యమైనంత సేపు శ్రద్ధ ఓరిమిలతో వారి కృపకై మిగిలినవి పట్టించుకోకుండా వేచి ఉంటే సరిపోతుంది గదా! ఇచ్చట వీళ్ళందరికీ చూడటానికి నేనంతో భక్తుడిగానే కనపడతాను కానీ ఎంత మూర్ఖత్వంలో ఉన్నానో తెలిసింది ఆయనకే కదా! వ్యామోహాలు బలంగా వున్న సమయంలో ఎలగా కుక్కలానే ప్రవర్తించటం తప్ప ఏమి చేయ లేకున్నాను గదా కనీసం ఇప్పుడైనా శ్రద్ధాభక్తులతో స్మరిస్తే అప్పుడు నన్ను వీరు రక్షించగలరు గదా! అలా మాష్టారు (శ్రీ భరధ్వాజ మాష్టారు) ప్రసాదించిన భావాలతో దర్శనం అయ్యేంత వరకు ఉండాలనే ప్రయత్నిస్తున్నాను. మహాత్ముల కాఠిన్యం మాటున దాగి వుండే ప్రేమ తెలియబరిచి నేను అచ్చట శ్రద్ధతో నామస్మరణతో అంతసేపు నిలబడటానికి అవసరమైన బుద్ధిని ప్రసాదించిన శ్రీ భరద్వాజ మాష్టారు గారికి కృతజ్ఞతలు తెలుపుకొంటూ ధ్యేయం చాలా వరకు శ్రద్ధతో స్మరించటానికే ప్రయత్నిస్తూ నిలిచి ఉన్నాను. ఇంచుమించు 4 గం॥ల ప్రాంతంలో చుట్టు ప్రక్కల వారే కాక, ఒక వ్యక్తి వచ్చి నన్ను భిక్షగాడు అనుకొని సాయినాథుని భక్తుడు అనుకొని బాబా గుడికి దారి తెలియక, వెళ్ళలేక అచ్చట ఉన్నాననుకొని నాకు బాబాగుడికి దారి చూపిస్తావని, ఏవూరు ఏమి కావాలి అలా అడుగుతూ పట్టుకొని సాయినాథుని గుడికి దారి చూపించ బోతుంటే నేను మాములుగానే అతనికి దండం పెట్టి



వెళ్ళిపొమ్మని నా గూర్చి పట్టించు కోవద్దనే సైగ చేస్తున్నాను. ఇంతలో పాలేరు మరల బయటకు వచ్చి చూచి తీవ్రంగా బాబు గారు లేరంటుంటే ఇక్కడ నిరాహార దీక్ష చేస్తే ఎట్లా, అంటూ దండం పెట్టి వాళ్లను వెళ్ళి పోమనటం అతనికి తీవ్రంగా కోపంకల్గించింది. బ్రాహ్మణుడువు కాబట్టి ఇప్పటి వరకు చేయి చేసుకోలేదు. లేకుంటే ఈపాటికి విరకొట్టే వాణ్ణి. ఇలా అంటూ నేను రిప్లై ఇవ్వక పోవడంతో మరింత కోపం వచ్చింది. ఇంక నాకు భావం కొంత సడలడంతో నెమ్మదిగా వీధి చివరి వరకు తరువాత ఇంక సాయిని స్మరించు కొంటూ బాబు గారికి, మాష్టారు గారికీ నమస్కారాలు మనస్సులోనే తెలుపు కొని చివటం వెళ్ళి తరువాత నేను అప్పుడు చదువుకుంటున్న స్థలం అయిన బెంగుళూరుకు వెళ్ళి ఫోయాను. బెంగుళూరు వెళ్ళేటప్పుడు కూడా నా స్థితి చంచలంగానే ఉండి. వెళ్ళిన త్వరలో ఒక రోజు బాబా పటం వద్దనుంచుని నామ స్మరణ ఒక గంట చేయదలచుకొని, చేయగానే ఆ రాత్రికి కోల్డ్ ఫీవర్ వచ్చి తర్వాత రోజు వైద్యశాలలో చేరవలసి వచ్చి రెండు రోజులు స్నేహితుల సహకారంతో అచ్చట ఉన్నాను. అప్పుడు ఒక రోజు ఈ చలి జ్వరం బాబు గారి వద్ద వర్షంలో తడవటం ఆ ట్రీట్‌మెంట్ కే వచ్చింది అనిపించి దానికే అయితే ఈ రోజు బాబు గారి వద్ద నుండి ఏదో నిదర్శనం ప్రసాదించమని కోరుకున్నాను. ఆ రాత్రే బాబు గారు స్వప్నంలో ఒక బల్ల మీద కూర్చుంటే ఒక పిల్లవాడు ఈయనే సుధీంద్రబాబు గారు, నమస్కరించుకో అని చెబుతున్నాడు. నేను నమస్కరించుకున్నాను. బాబుగారే స్వప్న దర్శనం అనుగ్రహించారు. వారు సర్వజ్ఞులు, సర్వసమర్ధులు, సర్వవ్యాపకులు,

కరుణామయులు. సర్వప్రేరణాధికారి అన్న నిదర్శనంగా జ్వరం తగ్గిన నుండి ఇదివరలో ఇంచుమించు 4 నెలల నుండి అంతగా పీడించిన సినిమాల వ్యామోహం ఎంతో పలుచబడి ఎన్నో రెట్లు మనః పరిస్థితి మెరుగయింది. ఈ విధంగా ఏమాత్రం అర్హత, తగినంత ఓరిమి, పట్టుదల లేకున్నా సాయినాధుడు బాబుగారి రూపంలో ఎంతో చంచలమై , అసలు ఇక కుదుట బడుతుందా? అన్న నిరాశకు గురైన నా మనస్సును కుదుట పరిచి వారి సర్వసమర్థతను, నా పై ప్రేమను మరొక్కసారి నిరూపించుకొన్నారు. అంతేగాక ఏ ముఖం పెట్టుకొని వారి దర్శనం అడుగుతాను అనుకొన్ననాకు దానిని కూడా ప్రసాదించారు.

సాయి, దమ్మపేట, ఖమ్మం జిల్లా.

శ్రీ సుధీంద్ర బాబు గారితో,

మాష్టరుతో ఉన్న సాయి దాస్‌గారి అనుభవం:-

1987 లో మాష్టారు గారు చెప్పిన ప్రకారము సాయి దాసు గారు మరి కొందరు కలిసి బాబు గారి దర్శినానికి వెళ్ళారు. బాబు గారు వారందరికి కుర్చీలు చూపించి కూర్చున్న తరువాత ఆయన మాత్రం క్రింద కూర్చున్నారట. వారు బయపడి లేచి నిలబడితే ఆయన "నేను చెప్పినట్లు ఉండే పనయితేనే ఇక్కడ వుండండి. లేక పోతెవెళ్ళిపోండి" అని చెప్పితే వారు కూర్చున్నారట. తరువాత అందరిని అడుగుతూ వచ్చి చివరకు సాయిదాస్ గారిని గూర్చి అడిగారట. ఆయన "నాకు త్రాగుడు అలవాటుగా వుంది. మాన లేక పోతున్నారు" అని అన్నారట. వెంటనే బాబుగారు చకచకా 30 రకాల Foreign Wisky Brandy ల పేర్లు చెప్పి



యివి త్రాగుతావా అని అడిగారట. (వాటి పేర్లను బట్టి అవి చాలా ఖరీదైన మనదేశంలో దొరకని Drinks) అప్పుడు సాయి దాస్ గారు కంగారు పడి అబ్బే అవి అన్నీ కాదండి, బీరు, వగైరా అని చెబితే బాబు గారు ప్రక్కనున్న ఆడ వారితో "ఏమమ్మ కాన్పు సమయంలో గర్భిణీ స్త్రీలకు బ్రాంది యిస్తారు కదా నొప్పి తెలియకుండా ఉండేందుకు" అని అడిగారట. వారు నిజమే నంటే ఆయన సాయి దాస్ వైపుకు తిరిగి "పో! పో! ఎంత దూరం పోతావో పో; బొగ్గు బొగ్గు గా ఉంటే అన్నింటికీ మసి పూస్తుంది. అదే బొగ్గును కాల్చి నిప్పు చేస్తే అందరికి ఉపయోగ పడుతుంధి" అని అన్నారట.

సాయి దాస్ గారు మాష్టరు గారి వద్దకు వచ్చి బాబు గారు చెప్పిన మాటలు చెప్తే ఆయన "చెడు అలవాట్లు బొగ్గు వంటివి. అవి వున్న వారిని చూస్తే ప్రక్కవారికి కూడా అలవడుతాయి. అదే వారు ధర్మ కార్యాలను ఆచరిస్తే వారు పది మందికి ఉపయోగపడుతారని వారి భావము అని వివరంగా చెప్పారట.

లౌకింగా Cent percent correct

ఆధ్యాత్మికంగా లక్ష రెట్లు తప్పు అన్నారు - శ్రీ భరద్వాజ.

శ్రీ సుధీంద్ర బాబు గారితో

దత్త సాయి పూజారి వి.హరి ప్రసాద్ గారి అనుభవం:-

పాలంగిలో ఉన్నప్పుడు సుధీంద్ర బాబుగారింటికి హరి, హరి స్నేహితుడు వెళ్ళారట. అప్పుడు బాబుగారు యింటి వరండాలోకి వచ్చి

ఏమి కావాలని అడిగారట. హరిగారి మిత్రుడు నమస్కరించి తాను నూతన గృహ ప్రవేశం చేస్తున్నానని వారిని రావాలిని కోరారట. అంతట బాబు గారు "నేను మీ బంధువునా, స్నేహితుడినా, పరిచయస్తుడినా, నాదగ్గర కొచ్చి నన్నేందుకు పిలుస్తున్నారు?" అని అన్నారట. వారి స్నేహితుడు "అదికాదు సార్ మీరు మహత్ములని మీదగ్గర కొచ్చాము" అంటే ఆయన "నేను మహత్ముడినని తెలుసుకోవాలంటే నీవెంత మహత్ముడివి? "అని ఎదురు ప్రశ్నవేశారట. తరువాత హరిగారి తో "మీ కెవరు చెప్పారు నా వద్దకు పొమ్మని" అని అడిగారట. హరిగారు "మాష్టారు గారు పుస్తకాలలో వ్రాసారు" అని అంటే ఆయన "అతనెవరో గొట్టంగాడు వ్రాస్తే మీరు వచ్చేదేనా పొమ్మని" అరిచి పంపివేసారట.

Bajaj show room లో పని చేసే రహీం అనుభవం:-

ఉద్రాజవరంలో ఉన్నప్పడు వారింటికి వెళ్ళితే తలుపులు మూసి ఉన్నాయట. అతను ఆయింటిమెట్లపై కూర్చుని మాష్టారుగారిని తలుచుకొంటుంటే లోపల బాబు గారు TV పెట్టుకొని TVలో "మంజునాథ" సినిమాలోని పాటలు వస్తూ వుంటే ఆయన కూడా పెద్దగా పాడుకొంటూ చూస్తూ వున్నాడట. కొంత సేపటికి ఆయన వెలుపలికి వచ్చి దూరంగా వున్న కారు దగ్గరకి వెళుతూవుంటే ప్రక్కనే వున్న రహీం ఆయనకు నమస్కారం చేసారట. వెంటనే ఆయన అతనిని పట్టుకొని కొట్టారట యితను పరిగెత్తి వచ్చేసారట. మహత్ముల దర్శనం పుణ్యం, స్పర్శనం పాప నాశనం అన్నారు. రహీం గారికి ఆ మహనీయుని స్పర్శ లభ్యమయింది. ధన్యజీవి.



కావలిలో ఉండే హరి అనుభవం:-

నేను 12/10/2002 శనివారం చివటం నుండి ఉంద్రా జవరం వెళ్ళి బాబు గారింటి ముందు 2 గంటల సేపు అరుగు మీద కూర్చొని ఉన్నాను. ఆయన బయటకు రాలేదు. కొంత సేపటికి పెద్ద వర్షం వచ్చింది. నేను ప్రక్కనే వున్న వసారా క్రింద నిలబడి సగం తడుస్తూ వుంటే బాబుగారి కారు డ్రైవరు చూచి జాలిపడి "నువ్వు అటువైపు ఉంటే ప్రయోజనం లేదు. ఇప్పుడు బాబుగారు కారులో వెళతాను సిద్ధం చేయమని చెప్పాడు. కాబట్టి నువ్వు వచ్చి కారు షెడ్డులోనే నిలబడి పుస్తకాలు కనబడకుండా లోపల దాచుకో, ఎవరైనా అడిగితే వర్షానికి నిలబడ్డాను అని చెప్పు, బాబుగారికి నమస్కారం వగైరా చేయవద్దు" అని చెప్పాడు. నేను నిలబడి ఉంటే కొంత సేపటికి బాబుగారు వచ్చి కారులో కూర్చుని "నావైపే చూస్తూ చేయి చూపిస్తూ ఏమిటన్నట్లు సైగ చేసాడు." నేను నమస్కారం చేసాను. అపుడు ఆయన "ఊరికే ఊర్లు తిరుగుతూ ఉంటావు పూకుముండాకొడకా, ఒక్క చోటనే ఉండలేవా; ఇక్కడ ఏముంది చూడడానికి" అని తిట్టి ప్రక్కవారితో మాములుగా మాట్లాడుతూ యిక నన్ను పట్టించు కోలేదు.

శ్రీచివటం అమ్మగారు మన మధ్య నుండగా నేను (రచయిత) వారినిదర్శించ పోతూ శ్రీభరద్వాజమాష్టరు గారికి ఆవిషయం చెప్పేందుకు వెళ్ళాను. ఆవిషయం విన్న మాష్టరు గారు "శ్రీ సుధీంద్రబాబు గారు అనే గొప్ప మహాత్ములు చివటం చూట్టు ప్రక్కల గ్రామాలలో ఉంటారు. అవసరమైతే ఒక్కరోజు శెలవు పెట్టయినా వారిని తప్పక దర్శించి రమ్మని" చెప్పారు,

నే నక్కడ విచారిస్తే వారు తణుకులోనే ఉన్నట్లు తెలిసి వెళ్ళాను.నాతోటి శ్రీ మతి సుబ్బ మాంబ అనే ఆమె కూడా వచ్చింది. శ్రీ చివటం అమ్మగారి దర్శనా నంతరం అమ్మకు చెప్పి మేము శ్రీ సుధీంద్ర బాబుగారి దర్శనానికి వెళ్ళాము. శ్రీ బాబు గారు ఒక ఇంటి మిద్దె పైన ఒక గదిలో భక్తులచే పరి వేష్టించబడి ఉన్నారు. భక్తులు చాలా ఎక్కువగా ఉన్నందున ఇంకా భక్తులు వస్తే త్రొక్కిస లాట అవుతుందని గది తలుపులు మూసి బయట ఒకరిని కావలి పెట్టి యున్నారు. మేము పోగానే కాపలా ఉన్న భక్తుడు మమ్ములను గది బయట కూర్చో బెట్టాడు. మాకు శ్రీ బాబు గారు దర్శన మివ్వదలచు కుంటే తలుపులు తీయుమని సైగ చేసినా సరిపోయేది. కానీ అంతమందిని దాటుకొని వచ్చి తలుపులు తీసి నాముందు కూర్చున్నారు. వారిపోటో నేను చివటం రామ మందిరంలో చూచి ఉన్నందున వెంటనే వారికి సాష్టాంగ నమస్కారం చేశాను. "ఎందుకు దండం పెట్టావు. దేవుడెక్కడున్నాడు" అంటూ కేకలేశారు, నేనేమీ పలకలేదు "నిన్నెవరు పంపారు?" అనగానే నేను శ్రీ భరద్వాజ మాష్టర్ గారని చెప్పాగానే "ఆయన పెద్ద దొంగ , తన దంతా దాచిపెట్టుకొని మాది బయటేస్తుంటాడు" అన్నారు. ఒకరు మూడు టీలు తెచ్చిచ్చారు. శ్రీ బాబు గారు కొంచెం త్రాగి త్రాగు తావా అన్నారు. నేను తల ఊపగానే గ్లాసిచ్చేశారు. మేమిద్దరం చెరి కొంచెం మా గ్లాసుల్లో పోసుకొని త్రాగాము. వెంటనే శ్రీబాబు గారు "don't care for the world , go ahead as your will Says , అరటి పండిస్తే మంచి వాడంటారు. ఇవ్వకుంటే పిసినారి అంటారు. వీళ్ళనేంటి మనం లెక్క జేసేది" అని ముమ్మారు పలికి Now



you can go అన్నారు. అమహనీయుని సందేశమే నేను గొలగమూడిలో నిలిచేటట్లు చేసింది. నా జీవితాంతము నన్ను నా ధ్యేయము వైపు నడిపించే వేదవాక్కును గ్రహించిన ఆ చల్లని తండ్రికి నా శతసహస్ర నమస్కారములు.

చి॥ రవి అనే కుర్రవాడు ఖమ్మం జిల్లా దమ్మపేట నుండి శ్రీబాబు గారి దర్శనార్ధమై చివటం వచ్చి మూడురోజులున్నాడు. శ్రీ చివటం అమ్మగారి ఆశ్రమంలో అన్నీపెట్టారు గాని శ్రీ బాబు గారి అడ్రసు చెప్పలేదు. ఈ మూడురోజులూ పారాయణ చేస్తూనే ఉన్నాడు. ఇక లాభం లేదని ఇంటికి వెళ్ళిపోవాలని రోడ్డు మీద నిలబడి బస్సు కొరకు ఎదురు చూస్తున్నాడు. ఒక టీ కొట్టు అతను ఈ కుర్రాణ్ణి పిలిచి విషయం కనుక్కొని శ్రీబాబుగారి అడ్రసు నేను చెపుతాను. వెళ్ళి దర్శించుకోమని చెప్పాడు. ఈ కుర్రాడు ఉండ్రాజవరంలో ఉన్న శ్రీబాబుగారి ఇంటి ముందుకు చేరాడు. మెయిన్ గేటు మూసి వుంది. లోపల శ్రీబాబుగారు ఎవరితోనో మాట్లాడుతున్నారు. మెయిన్ గేటు తీసేంతవరకు లోపలికి పోకూడదని వాకిలి ముందు కూర్చొని ఎదురెండలో రెండు గంటల సేపు పారాయణచేస్తూనే ఉన్నాడు. 11న్నర గంటలప్పుడు ఎవరో ఇద్దరు వ్యక్తులొచ్చి దబదబా తలుపు తడుతూ శ్రీబాబుగారిని చాలా పెద్దగా అరుస్తూ పిలువసాగారు. శ్రీబాబుగారు ఉగ్రులై వారిని చాలా నీచంగా తిడుతూ వెళ్ళమన్నారు. వాళ్ళు మేము స్వామి మీరు మా గ్రామంలో ఉండేవారు కదా? అని ఎంతో బ్రతిమాలుతున్నా శ్రీబాబుగారు వారి గోల వినిపించుకోకుండా వెళ్ళకుంటే తంతానని బెదిరిస్తున్నారు. ఇకలాభం లేదని వాళ్ళు తమ దారిన తాము వెళ్ళి పోయారు. ఈ కుర్రాడు అక్కడే నిలబడి

వున్నాడు. ఇంత రచ్చ జరిగినా ఈ కుర్రాడిని పల్లెత్తు మాట అనలేదు. కన్నెత్తి అతని వైపు కూడా చూడలేదు. వాళ్ళు పోగానే శ్రీబాబుగారు ఈ కుర్రాడి వైపు తిరిగి "ఏం బాబు ఎక్కడి కొచ్చావ్?" అని ఎంతో మధురంగా పలకరించారు. "తమ దర్శనానికి వచ్చాను. స్వామీ" అని అనగానే "అయిపోయిందిగా ఇక వెళ్ళిరా" అని ప్రేమగా అన్నారు. రవి తిరిగి వచ్చేశాడు. రవిని అంత ప్రేమగా పలకరించేందుకు అతని పారాయణే కారణము. అతని పారాయణే చివటంలోని టీ కొట్టు అతను తనకై తానే శ్రీబాబుగారి అడ్రసు చెప్పేటట్లు చేసింది. గనుక శ్రీబాబుగారి కృప పొందాలంటే జీవితంలో మన నడవడిలో సత్యం, ధర్మం తప్పకుండా ఉండడం, మన పారాయణే కారణాలని మనం బాగా గుర్తించాలి.



# శ్రీ శ్రీ శ్రీ సుధీంద్ర బాబు గారు



రచన: పెసల సుబ్బరామయ్య